31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 28 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## జిల్లాలో పెట్రోల్ సరఫరా, నిల్వలపై సమీక్ష




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 27 :** జగిత్యాల జిల్లాలో పెట్రోల్ సరఫరాపై ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న పెట్రోల్ సరఫరా, నిల్వలపై సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వల వివరాలను, గత కొన్ని రోజులుగా జరుగుతున్న అమ్మకాల గణాంకాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు చమురు సంస్థల సేల్స్ ఆఫీసర్లతో మాట్లాడి, జిల్లాకు పెట్రోల్ లోడింగ్ పెంచాలని, ఎక్కడా అంతరాయం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించినా లేదా నిబంధనలకు

2లో

### ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు

## స్వీయ గణనకు అవకాశం



- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 27 :** జనగణన 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను సోమవారం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో స్వీయ గణనపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ జనగణనను రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు.మొదటి విడతలో మే 11నుండి జూన్9 వరకు ఇండ్ల గణన,రెండవ విడతలో జనాభా గణన నిర్వహిస్తారని వివరించారు. ఆధునిక డిజిటల్ సాంకేతికత ద్వారా ఖచ్చితమైన,పారదర్శకమైన డేటా సేకరణ జరుగుతుందని, ఇందుకోసం ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు జనగణన లో భాగంగా ఈ నెల26 నుండి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించబడిందని,ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున ఉత్సాహంగా పాల్గొని తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు.అంతకుముందు జనాభా అధికారులు స్వీయగణన చేసుకునే విధానం పై పవర్

2లో

### డంపింగ్ యార్డ్ పై..

## ఉనికి కోసమే కౌశిక్ కొత్త నాటకం

- “బండి” ఆనాడు ఎందుకు ప్రశ్నించలేదు?
- అది డంపింగ్ యార్డ్ కాదు.. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్
- కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 27 :** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని, కుటిల రాజకీయం కోసం బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న కుట్రలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని, కాంగ్రెస్ పార్టీ డంపింగ్ యార్డ్ అని ఎక్కడా చెప్పలేదని, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ మాత్రమే చెప్పిందని, డంపింగ్ యార్డ్ కు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ కు తేడా తెలుసుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్లో నియోజకవర్గంలోని 181మంది లబ్దిదారులకు 58,44,500/- విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ డంప్ యార్డ్ గురించి, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ గురించి తెలియకుండా మాట్లాడుతున్నారని, ఈ ప్రతిపాదనపై ప్రభుత్వం ఇంకా ముందుకు వెళ్లలేదని, అయినప్పటికీ ఏదో జరుగుతుందని ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని, గత ప్రభుత్వం (బిఆర్ఎస్) లో ఈ ప్రతిపాదన వచ్చిందని బీజేపీ పార్టీ ఎంపీ ఈటెల రాజేందర్, కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సజయ్ మాట్లాడారని అప్పుడు ఎమ్మెల్సీ గా ఉన్న కౌశిక్ రెడ్డి ఇది తెలిసి కూడా తన ఉనికిని కాపాడుకోవడానికి ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా చస్తా అని శవ రాజకీయాలు తప్ప ప్రజల బాగోగుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. కరీంనగర్లో ప్రజలు డంపింగ్ యార్డ్ వద్దని చెప్పినప్పటికీ ఎంపీగా, కేంద్ర

2లో

## బాధితుల సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 27 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 27 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపుకలెక్టర్లు,ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 63 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జనాభ లెక్కల-స్వీయ గణన -2027 పై జిల్లా స్థాయి అధికారులకు డెమో క్లాస్ నిర్వహించారు.ప్రతి ఉన్నతాధికారి తమ కింది స్థాయి ఉద్యోగుల వరకు

2లో

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 27 :** తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం పిలుపు మేరకు ధర్మపురి పట్టణంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహంకు పూలమాలలు వేసి అనంతరం బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అక్కడ ఉన్న స్థానికులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ సంగి సత్తెమ్మ, ధర్మపురి మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్, పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, నాయకులు ఓడ్నాల మల్లేశం, సంగి శేఖర్, చిలువేరి శ్యాంసుందర్, బండారి అశోక్,చుక్క రవి,బాకీ శేఖర్, అనంతుల లక్ష్మణ్, ఎండీ షమీమా,తరాల కార్తీక్, జెట్టి రాజన్న, ఆనందాసు శ్రీనివాస్, స్తంభంకాడి మహేష్,నక్క రాజేందర్, మామిడి శ్రీనివాస్, అక్కనపెల్లి సురేందర్, చల్ల రవి,కాశెట్టి విజయ్, వేముల నరేష్, కళ్ళెం రిషిరెడ్డి,ఎండీ రావుఫ్ మొలుగూరి రాజన్న, చిపిరిశెట్టి రాజన్న, కనకుల స్వామి, మొలగూరి ప్రశాంత్, అంబటి లక్ష్మణ్, మామిడి శివసాయి, మూట పెల్లి రాజేందర్,ఎడ్ల రాజేశం, ఎండీ అలీ, మూటపెల్లి రాహుల్, అప్పాల శివ, దుర్గం రవి, ముత్తునూరి మహేష్, కొండాపురం యశ్వంత్, చల్ల మున్నా,గడిపెల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజారాంలో రైతులకు అవగాహన సదస్సు



**చురకలు విలేకరి,ధర్మపురి,ఏప్రిల్ 27 :** మండలంలోని రాజారాం గ్రామంలో సోమవారం వ్యవసాయ శాఖ, వ్యవసాయ కళాశాల, జగిత్యాల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేతలు కార్యక్రమం ద్వారా పలు అంశాలపై అవగాహనా కల్పించారు. ఇందులో భాగంగా పంటలలో యూరియాని సిఫరాసు మేరకు వాడటం, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడం, పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, మార్కెట్ లో గిరాకీ ఉన్న వరి రకాలు పండించడం, సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, సాగు నీటి యాజమాన్యం పైన అవగాహన కల్పించారు. పచ్చి రొట్ట పైర్లు సాగు చేస్కోవాలని మరియు పంట అవశేషాలు కాల్చకుండా భూమిలోకలియ దున్నే పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పొలాస అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. సౌజన్య,డా. కె. భవిత,ఏవో యం.రాజకుమార్, గ్రామ సర్పంచ్ జెల్ల బుచ్చయ్య, ఏఈవో అజయ్ కుమార్, హెచ్ఐవో వంశీ కృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**అందరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేయాలని సూచించారు.పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వారం బాలల పరిరక్షణ, డ్రగ్స్ రహిత సమాజం కార్యక్రమాలు ఉన్నందున జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత,బి.రాజ గౌడ్,జగిత్యాల,కోరుట్ల,మెట్పల్లి ఆర్డీవో లు మధు సూదన్,జీవాకర్ రెడ్డి, నరసింహ రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు,తహసీల్దార్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం

**మొదటి పేజీ తరువాయి...** పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

**కలెక్టరేట్లో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు...**

జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయాలలో జనగణన అవగాహన కోసం ప్రత్యేకంగా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయబడినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ సెల్ఫీ పాయింట్ల వద్ద ఫోటోలు తీసుకొని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకోవడం ద్వారా మరింత అవగాహన పెంపొందించవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్




స్వయంగా సెల్ఫీ పాయింటును సందర్శించి ఫోటోలు దిగారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత, జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థలు బి రాజ గౌడ్ మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు సెల్ఫీ పాయింటు దగ్గర ఫోటోలు దిగారు.

**స్వీయ గణన చేసిన జిల్లా కలెక్టర్...**

జనగణన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ స్వయంగా వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి స్వీయ గణన పూర్తి చేసినట్లు తెలిపారు. 5 నుండి 10 నిమిషాల్లో స్వీయ గణన పూర్తవుతుందని, అధికారులు మరియు వారి సిబ్బంది ముందుగా తొందరగా స్వీయ గణన పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రజలందరూ ఇదే విధంగా ముందుకు వచ్చి స్వీయ గణనలో ఉత్సాహంగా పాల్గొనాలని, వారి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ–జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ స్వయంగా మాట్లాడుతున్న వాయిస్ సందేశాల ద్వారా జనగణన ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజె యాలని అధికారులకు సూచించారు. గ్రామాలు, పట్టణాలలో ఈ వాయిస్ సందేశాలను విస్తృతంగా ప్రసారం చేసి ప్రతి ఇంటికీ సమాచారం చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఎమ్మెస్సార్ సేవలు మరువలేనివి



### -ఎమ్మెస్సార్ 5వ వర్ధంతి సందర్బంగా పలు కార్యక్రమాలు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 27 :** మాజీ మంత్రివర్యులు, మాజీ పీసీసీ అధ్యక్షులు దివంగత నేత స్వర్గీయ ఎమ్ సత్యనారాయణ రావు 5 వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.దివంగత ఎమ్మెస్సార్ 5వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెస్సార్ మనువడు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు గారి కెరీర్ కన్సుల్టజ్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్లో ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఎమ్మెస్సార్ 5వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెస్సార్ గారి స్వగ్రామం వెదిరలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నరాజమల్లయ్య ఆధ్వర్యంలో ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెదిర గ్రామస్తులు, ఎమ్మెస్సార్ అభిమానులు పాల్గొన్నారు. దివంగత నెట్ ఎమ్మెస్సార్ వర్ధంతి సందర్భంగా కమాన్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం లావణ్య,నాగప్రసాద్ ఆధ్వర్యంలో కమాన్ పూర్ గ్రామంలో ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చేర్మెన్ కర్ర రాజశేఖర్, జిల్లా గ్రంధాలయ చేర్మెన్ సత్తు మల్లేశం,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రవణ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్న రాజమలయ్య,సిరిపురం లావణ్య, నాగ ప్రసాద్,సంకూరి నరేష్,కుంబాల రాజ్ కుమార్,దినేష్ పాల్గొన్నారు. దివంగత ఎమ్మెస్సార్ 5వ వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని స్థానిక కార్ఖనా గడ్డ వృద్ధులు ఆశ్రమంలో వృద్దులకు,వికలాంగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సూడా చేర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం లావణ్య ,నాగప్రసాద్,అబ్దుల్ రహమాన్,అమీర్, సంకూరి నరేష్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కాశిపాక రాకేష్, హరీష్ గౌడ్, సాదిక్, వాజీద్, సమీర్, కుంబాల రాజ్ కుమార్, రాజ్ కోటి తదితరులు పాల్గొన్నారు.మాజీ మంత్రివర్యులు, మాజీ పీసీసి అధ్యక్షులు స్వర్గీయ ఎమ్ సత్యనారాయణరావు ఎమ్మెస్సార్ 5వ వర్ధంతి సందర్భంగా టీపీసీసీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బిబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని స్థానిక సీఎస్ఐ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ నగర్ అధ్యక్షులు లింగంపల్లి బాబు,వెన్న రాజమలయ్య, సంకూరి నరేష్, సత్యం,సమీర్,రాకేష్,దినేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహమాన్,సిరిపురం లావణ్య,నాగప్రసాద్,వెన్నె రాజమల్లయ్య, సంకూరి నరేష్,జేరిపోతుల వాసు, వాజీద్,సాదిక్,మతిన్,ఇరుకుల్ల ఉప సర్పంచ్ కాశిపాక రాకేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పెట్రోల్ సరఫరా, నిల్వలపై సమీక్ష

**మొదటి పేజీ తరువాయి...**విరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని యజమానులను హెచ్చరించారు. జిల్లాలో అవసరమైన మేర నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, అనవసరంగా పెట్రోల్ను నిల్వ చేసుకోవద్దని అధికారులు కోరారు. పెట్రోల్ బంక్లలో నిల్వలను యాజమాన్యాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి మరియు వ్యవసాయ సంబంధిత వాహనాలకు పెట్రోల్ నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాపారస్తులకు అమ్మకాలు జరపకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిల్వల దృష్ట్యా ముందస్తుగానే ఆయిల్ కంపినీకి ఇండెంట్ పెట్టి స్టాక్స్ కొరత లేకుండా తెప్పించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత,జిల్లా పౌరసరఫరా అధికారి జితేందర్ రెడ్డి, సేల్స్ ఆఫీసర్స్, అసోసియేషన్ నాయకులు,సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ పై.. ఉనికి కోసమే కౌశిక్ కొత్త నాటకం

**మొదటి పేజీ తరువాయి...**మంత్రిగా బండి సంజయ్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కానీ ఆయన హుజురాబాద్ వచ్చి ప్రజలను రెచ్చగొట్టడం దారుణమని, ఇది కేంద్ర మంత్రి విజ్ఞతకే వదిలేస్తున్నామని, కౌశిక్ రెడ్డి, బండి సంజయ్ వ్యాఖ్యలు ఒకేలాగా ఉన్నాయని ఇద్దరు దొందూదొందే అని మండిపడ్డారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ వేరే చోటుకు తరలించేలా మంత్రులను సంబంధిత అధికారులను కలిశామని, దానికి అనుగుణంగా మున్సిపల్ పాలకవర్గం ప్లాంట్ వేరే చోటుకు మార్చాలని తీర్మానం చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హాని చేసే పని చేయదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, దేవస్థాన చైర్మన్లు, మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శికి సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 27 :** జిల్లా కాంగ్రెస్పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామకమైన ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్కం దత్తాద్రి గౌడు ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమకమైన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డిలకు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి సోమవారం శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సభేరా బేగం గౌస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్గౌస్ బాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి మండే శ్రీనివాస్ యాదవ్ గుర్రాల రాజిరెడ్డి,తదితరులు పాల్గొనిఅభినందించారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 27 :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దావా వసంత సురేష్ మాట్లాడుతూ ఎన్నో కుట్రలు కుతంత్రాలను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ ఏకం చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉన్నా తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీలో ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలి దానాలు అయితే పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల బలిదానం అవుతుందని, స్వరాష్ట్ర పాలనలో కాకుండా సమైక్య పాలనలో ఉన్నట్టు రేవంత్ రెడ్డి పాలన ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులు అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ ఎల్ రమణ నివాసంలో...**

ఎమ్మెల్సీ ఎల్ రమణ నివాసం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ ఎల్ రమణ నివాసం, ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం వద్ద పార్టీ సీనియర్ నాయకులు అయిల్నేని సాగర్ రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసంలో....**

మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జీవన్ రెడ్డి వద్ద పార్టీ నాయకులు దుర్గయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాలు

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (27) :** రైతులకు మద్దతు ధర పొందెందుకు కొనుగోలు కేంద్రలు ప్రభుత్వం ఎర్పాటు చేసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వర్షకొండ గ్రామంలో సహజ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఎఫ్పీఓ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, ఎఫ్పీఓ చైర్మన్ కుంభాల రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ పొనకంటి వెంకట్,మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ లతో కలిసి కృష్ణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని,ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు గ్రామంలోనే ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి పూర్తి లబ్ధి పొందాలన్నారు. ఎఫ్పీఓ ద్వారా రైతులకు పారదర్శకంగా సేవలు అందుతాయని, వెంటనే ఆన్‌లైన్ చెల్లింపులు జరుగుతాయన్నారు. తేమ శాతం 17 శాతం లోపు ఉండేలా, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పరిపాలన అధికారి జి. రాజేశం ,కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గంగాధర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బూస రాజేశ్వర్, మండల నాయకులు, ఎఫ్పీఓ డైరెక్టర్లు,విడిసీ సభ్యులు, వార్డు సభ్యులు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబియస్ పట్టా పొందిన పెంట భానుశ్రీ



**-ఆదిలాబాద్ రిమ్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి**

**-బానుశ్రీని అభినందిచిన పలువురు డాక్టర్లు, గ్రామస్తులు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (27) :** ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ మాజీ ఎంపిటిసి పెంట లక్ష్మీ- లింబద్రి దంపతుల పుత్రిక పెంట బానుశ్రీ వైద్య విద్యలో రాణించి ఎంబీబీఎస్ పట్టా అందుకున్నారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థ రాజివ్ గాంది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో ఆమె తన వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేశారు. అదివారం రాత్రి కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే పట్టాప్రదానోత్సవం వేడుకలో బానుశ్రీ గౌరవ అతిథుల చేతుల మీదుగా మెడికల్ డిగ్రీని అందుకున్నారు. విద్యాభ్యాసంలో ఆమె చూపిన పట్టుదలకి అధ్యపక బృందం అభినందించారు .తన కుమార్తె వైద్యురాలిగా పట్టా పొందడం పట్ల లింబద్రి- లక్ష్మీ దంపతులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో బానుశ్రీ ఒక ఉత్తమ వైద్యురాలిగా ఎదిగి, పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బానుశ్రీ ఘనత పట్ల వారి కుటుంబ సభ్యులు ,డాక్టరు,స్నేహితులు,సొంత కష్టం, తల్లిదండ్రులు కృషి తో వైద్య విద్యను పూర్తిచేసి పట్టా పొందడం పట్ల బానుశ్రీని పలువురు కొనియాడారు.

## హిందూసమ్మేళనం విజయవంతం చెయ్యాలి



**-ఇంటింటా ప్రచారం నిర్వహిస్తు ఆహ్వానం**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో సోమవారం హిందూ సమ్మేళనం కు రావలని కోరుతు హిందూ కరపత్రం ఆవిష్కరణ జరిగింది. హిందూ సమ్మేలన కమిటీ, మహిళలు ఇంటిటా తిరిగి ఎప్రిల్ 29 న అభయ హిందూ సేన ఫౌండర్ భగవద్గీత ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ , ముఖ్య వక్త మచ్చ జ్యోత్స్న శశిధర్, ప్రధాన వక్త జిన్న సత్యనారాయణ రెడ్డి లు హిందూ సమ్మేళనంకు హాజరవుతారని,సమ్మేలనంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, ధర్మ ప్రబోధిత సాంస్కృతిక కార్యక్రమాలు,స్వామీజీ, వక్తల ప్రసంగాలతో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమ్మేలనంకు డివిజన్ పరిదిలోని అన్ని గ్రామాల హనుమాన్,అయ్యప్ప, శివ తదితర దీక్షాపరులు,యువజన సంఘాలు, భజన బృందాలు, హిందూ సంఘాలు కుటుంబ సభ్యులతో పాల్గొనాలని కోరుతు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు,మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన మెట్‌పల్లి సీఐ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,ఏప్రిల్ 27 :** మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ బాబు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్‌కు సీఐ సురేష్ బాబు పూల మొక్కను అందజేశారు.

## జూనియర్ సివిల్ జడ్జికి సన్మానం




**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్,27 :** మెట్‌పల్లి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో గత మూడు సంవత్సరాలుగా జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహించిన నరం అరుణ్ కుమార్ బదిలీపై వెళ్లనున్న సందర్భంగా మెట్పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమిరెడ్డి లింగారెడ్డి పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుణ్‌కుమార్ గత మూడు సంవత్సరాలుగా కేసుల పరిష్కారం లో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. ముఖ్యంగా పి.ఎల్.సి, లోక్ అదాలత్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఉచిత న్యాయం అందే విధంగా కృషి చేశారని కొనియాడారు. రాజీ మార్గాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వివాదాలను సులభంగా పరిష్కరించడంలో ఆయన తీసుకున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## 24 గంటల్లో దొంగతనం కేసు చేధించిన పోలీసులు

**-ఇద్దరు మైనర్ల అరెస్టు..జువైనల్ హోమ్‌కు తరలింపు**

**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 27 :** ధర్మపురి పట్టణానికి చెందిన రాపర్తి ప్రభాకర్ ఇంట్లో దొంగతనం జరుగగా ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకొని 24 గంటల్లో దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. నిందితులు మైనర్లు కావడంతో వారిని జువైనల్ జడ్జి ముందు ప్రవేశపెట్టి జువైనల్ హోమ్ కు తరలించారు. చోరి కేసులో నిందితులను పట్టుకున్న సిబ్బందిని అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా ధర్మపురి ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ వేసవి సెలవులకు వెళ్లే వారు ఇంటి పక్కన వారికి సమాచారం ఇచ్చి వెళ్లాలని, రాత్రిపూట లైట్లు వెలిగేలా ఏర్పాటు చేసి వెళ్లాలని సూచించారు. విలువైన ఆభరణాలు ఉంటే ఇంట్లో ఉంచకుండా వారితోపాటు తీసుకువెళ్లాలన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్,తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,ఫకీర్ కోండాపుర్, యామపుర్,వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటి కోండాపుర్,వర్షకోండ, డబ్బ,ఇబ్రహింపట్నం, అమ్మకపెట్, కేశాపుర్, కోజన్ కోత్తుర్,ఎర్రపుర్ గ్రామలలో బిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పార్టీ జెండాలను ఎగరవేశారు. అనంతరం 25 వ సవత్సర వేడుకల సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేసుకున్నరు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన నాణ్యమైన సేవలందిస్తున్నాం

**-అందుబాటులో డిపార్టుమెంట్ ట్రాన్స్ ఫార్మర్ వాహనాలు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 27 :** రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ డిపార్టుమెంట్ ట్రాన్స్ ఫార్మర్ వాహనాలను అందుబాటులో ఉంచినట్లు జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో డిపార్ట్మెంట్ వాహనాలు 14 ఏర్పాటు చేశామని, ఇందులో ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని తద్వారా ప్రతి వాహనాన్ని మానిటర్ చేస్తూ త్వరిత గతిన రైతులకు అసౌకర్యం కలగకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రతి డివిజన్, సబ్ డివిజన్ పరిధిలో డిపార్టుమెంట్ ట్రాన్స్ ఫార్మర్ వాహనాలు అందుబాటులో ఉంచామని ట్రాన్స్ఫార్మర్ ఒక వేళా కాలిపోయిన వెంటనే సంబంధిత అధికారికి తెలియజేస్తే డిపార్టుమెంట్ వాహనం ద్వారానే తరలింపు 100 శాతం చేపడుతున్నామని వివరించారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా అత్యంత ప్రాధాన్యమని,రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వెంటనే సేవలు అందించేందుకు ఈ ప్రత్యేక డిపార్ట్మెంట్ ట్రాన్స్ఫార్మర్ వాహనాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ట్రాన్స్ ఫార్మర్ దెబ్బతిన్న సందర్భాల్లో ఆలస్యం లేకుండా వెంటనే మరమ్మత్తులు చేయడం లేదా ప్రత్యామ్నాయ ట్రాన్స్ ఫార్మర్ను అమర్చడం కోసం ఈ వాహనాలు ఎంతగానో దోహదపడు తున్నాయని తెలిపారు.వ్యవసాయ సీజన్ సమయంలో రైతులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొన సాగించేందుకు ఇది ఎంతోగానో ఉపయోగకరమని వివరించారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా ట్రాన్స్ఫార్మర్ సమస్య తలెత్తిన వెంటనే ఈ వాహనాల ద్వారా స్పందించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నట్లు చెప్పారు. దీనివల్ల రైతులకు సమయానికి అందచేస్తున్నా మని తద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైన వెంటనే సమీప విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని, ఎట్టి పరిస్థితుల్లో నూ స్వయంగా ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ పరికరాలను తాకరాదని సూచించారు.ఎటువంటి ట్రాన్స్ఫార్మర్ సమస్యలు తలెత్తిన వెంటనే 1912 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందించి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తారని తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందించడం ఎన్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేసి రైతుల ఆదరణ చూరగొనాలని పిలుపునిచ్చారు.

# క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్**



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 27 :** క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు. కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోగ్రామంలో సోమవారం డిజిటల్ మొబైల్ ఎక్స్ రే మిషన్ తో క్షయ నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన ఎక్స్రే మిషన్ సాయంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎక్స్రే తీసి వెంటనే క్షయ నిర్ధారణ చేపడుతున్నామన్నారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తేమడ పరీక్షలు చేయించు కోవాలని అన్నారు. సుమారు 68 మందికి పరీక్షలు చేశారు.ఈ కార్య క్రమంలో వైద్యాధికారులు నరేష్, పరమేశ్వరి,సీహెచ్ ఓ రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్లు వెంకట నర్సమ్మ ,అలివేలు ,ఎస్టీస్ శ్రీనివాస్,రేడియోగ్రాఫెర్స్ వికాస్,నర్సింగ్ ఆఫీసర్ లావణ్య,శ్రీజ, ఫార్మసీ ఆఫీసర్ శ్రీలత,హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

## వేతనాలు అందక
# జిపి సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 27 :** కొడిమ్యాల మండలంలోని గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పును గోటి కృష్ణారావు తెలిపారు. గ్రామపం చాయతీ సాధారణ నిధులు నుంచి చెల్లింపులు చేసిన చెక్కులు గత 18 నెలల నుండి జారీ చేసిన చెక్కులు రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించిందని, ఆ చెక్కులు తిరిగి ప్రభుత్వం చెల్లింపులు చేయాలని సర్పంచులందరిని కోరారు.గ్రామ పంచాయతీ ద్వారా వసూలైన ఇంటి పన్ను నుంచి చెల్లించిన వేతనాలు కూడా తిరస్కరించడం చాలా దారుణ మన్నారు.గత డిసెంబర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం కూడా సిబ్బంది వేతనాలు గ్రామపంచాయతీ నిధుల నుంచి చెల్లింపులు చేయాలని 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కూడా వేత నాలు చెల్లించవద్దని రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని,దీంతో గ్రామా లలో పంచాయతీలలో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికుల యొక్క భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందన్నారు. గ్రామ పంచాయతీ సాధారణ నిధుల నుంచి సిబ్బంది చెల్లింపులు సాధ్యం కాదని ఆదాయం కంటే వేదనాలు ఎక్కువ ఉన్నాయని సిబ్బంది వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపులు చేయాలని లేక పోతే చిన్న గ్రామపంచాయతీ ఉనికే ప్రశ్నార్థకంగా అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హిమ్మత్రావుపేట్ సర్పంచ్ అనసూయ,శనివారం పేట సర్పంచ్,మాజీ సర్పంచులు మల్లేశం, మల్యాల మహిపాల్ పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయ నిర్మాణానికి
# నిధులు మంజూరు చేస్తాం



**-టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 27 :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి అవసరమైన నిధులు త్వరలోనే మంజూరు చేస్తామని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ధరూర్ క్యాంపులోని సర్వే నెంబర్ 218లో కాంగ్రెస్ కార్యాలయానికి ఎకరం స్థలం ఇప్పటికే కేటాయించారని , కార్యాలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని డీసీసీ అధ్యక్షులు గాజెంగి నందయ్య పీసీసీ అధ్యక్షుడిని కోరారు. దీనిపై స్పందించిన మహేష్ కుమార్ గౌడ్, ప్రతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థలం ఎంపిక పూర్తయినందున జగిత్యాలలో కార్యాలయ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజెంగి నందయ్య, పీసీసీ సెక్రటరీ బండ శంకర్, పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ గుంటి జగదీశ్వర్, పీసీసీ సేవాదళ్ సెక్రటరీ ముకేశ్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చురకలు,విలేఖరి,వెల్గటూర్, ఏప్రిల్ 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట,సంకెనపల్లి,పైడిపల్లి, ఎండపల్లి మండలంలో అంబారీపేట,కొత్తపేట, పాత గూడూర్, సూరారం,గొడిశెలపేట, మారేడుపల్లి, ముంజంపల్లి, ఉండెడ గ్రామాల్లో ఐకెపి వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను వెల్గటూర్ ఏఎంసి చైర్మన్ గొల్ల తిరుపతిసోమవారం ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఏఎంసీ డైరెక్టర్లు, సంబంధిత అధికారులు ,రైతు నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఏప్రిల్ 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లో గ్రామ గ్రామాన బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్బావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పార్టీ గులాబీ జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రం వెల్గటూర్ లో గ్రామ శాఖ అధ్యక్షులు రంగు తిరుపతి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి జెండాను ఎగురవేయగా,ఆయా గ్రామాల్లో పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, ఏఎంసి మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి మళ్లీ ఆక్రమణకు యత్నం

**-ఇటుక బట్టీల పేరుతో ఆక్రమణ...కలెక్టర్ కు సర్పంచ్ ఫిర్యాదు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 27 :** జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమిపై మరోసారి ఆక్రమణ యత్నం జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ వంశీతో పాటు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ను కలిసి ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వే నెంబర్ 437లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ఇటుక బట్టీల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఇదే ఆక్రమణకు గురి కాగా ఇటీవలే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అయితే మళ్లీ అదే భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన ఈ భూమిని గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలకు కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వంశీ, గ్రామస్తులు కలెక్టర్ను కోరారు.

# పేదరికంలో పుట్టిన...పేదల దేవుడు డాక్టర్ సురేందర్

**-ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించిన 1987-88 ఎస్ఎస్‌సి బ్యాచ్ క్లాస్ మెంట్లు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 27 :** పేదరికంలో పుట్టి డాక్టర్ వృత్తి లో స్థిరపడి పేదలకు వైద్యం అందించిన పేదల దేవుడు డాక్టర్ సురేందర్ అన్నారు.నిర్మల్ జిల్లా భైంసా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తూ తమ క్లాస్మేట్ డాక్టర్ జిడి సురేందర్ గుండెపోటుతో ఇటీవల మరణించడం బాధాకరమని 1987-88 ఎస్ఎస్సి బ్యాచ్‌కు చెందిన క్లాస్మెంటు ఎల్లారెడ్డిపేట కొత్త బస్టాండ్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళు లర్పించారు.ఆయనఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు.డాక్టర్ సురేందర్ అమర్రహే,,,,,,అమర్రహే,,,,,, డాక్టర్ సురేందర్ కు జోహార్,,,,,,జోహార్లు,,,,,, అని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన క్లాస్ మెంట్ గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ మాజీ సర్పంచ్ భూమరాజం మాట్లాడుతూ పేదరికంలో పుట్టి పెరిగి ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి వరకు చదివి వైద్య వృత్తిని ఎంచుకొని ఉన్నత లక్ష్యం తో చదువుకొని నిర్మల్ జిల్లా భైంసా పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి సూపరీటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించిన డాక్టర్ సురేందర్ అక్కడి ప్రాంత పేద ప్రజలకు దేవుడయ్యాడన్నారు.సురేందర్ కుటుంబానికి ఆయన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.మరో క్లాస్మెంటు ప్రభుత్వ ఉపాధ్యాయులు కదిరే శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తమ క్లాస్మెంటు సురేందర్ డాక్టర్ వృత్తిని చేపట్టడం పట్ల తాము ఎంతో గర్వపడ్డామని అటువంటి వ్యక్తి గుండెపోటుతో మరణించడం తాము తట్టుకోలేకపోతున్నామన్నారు.ఆయన కుటుంబానికి క్లాస్ మెంట్లందరం అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.మరో క్లాస్ మెంట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిన్నతనంలో ఎంతో కష్టపడి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత లక్ష్యంతో డాక్టర్ వృత్తిని ఎంచుకొని భైంసా ప్రాంత ప్రజలకు వైద్య సేవలు చేసి పేదల డాక్టర్ అయ్యాడని ఆయన అంతిమ యాత్రకు తరలివచ్చిన జన సముద్రమే నిదర్శమని ఆయన గుర్తు చేశారు. ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న అతని పెద్ద కూతురుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ఆయన చిత్రపటానికి నివాళులర్పించ డానికి వచ్చిన క్లాస్మెంట్లు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు బండారి బాల్రెడ్డి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్ క్లాస్మేట్లు గుండాడి వెంకట్ రెడ్డి జాఫర్ షరీఫ్ హాజీ బాబా గంట రమేష్ గౌడ్,గంట నారాయణ గౌడ్,పబ్బ రాజు, ప్రభుత్వ ఉపాధ్యాయులు బాయికాడి రామచంద్రం,రవి నివాళులర్పించారు.

# గో సంరక్షణ చేపట్టాలని తహసీల్దార్‌కు వినతి పత్రం

**-గో ఆరాదన గో ప్రచార ఉద్యమ ప్రతినిధి ధ్యాప దేవయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 27 :** గో సంరక్షణ చేపట్టాలని ఎల్లారెడ్డి పేట తహసీల్దార్ సుజాతకు సోమవారంగో ఆరాధన గో ప్రచార ఉద్యమ ప్రతినిది ధ్యాపదేవయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గో ఆరాధనకు ప్రచార ఉద్యమం ప్రతినిధి ద్యాప దేవయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో సహా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భారతీయ సంస్కృతి రాజ్యాంగాను సారంగా అహింసా మార్గంలో భారతీయ గో అంశా రక్షణ కొరకు జరిగే ఆరాధన కార్యక్రమాలను గౌరవించిఆదరించాలని ఆయన కోరారు.భారతదేశంతో పాటు మన మండలంలో మన గ్రామంలో గోహత్యను రూపుమాపుట కొరకు అందరూ కృషి చేయాలని అందుకు అధికారులు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.గో సేవ కొరకు కేంద్ర చట్టమును గో సేవ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు, గో పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేసి ఏసి వేద లక్షణాలు వెలిగి ఉన్న గో ఆధారిత పంచగవ్య ఉత్పాదనల కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.ఈ గో సేవ గో రక్షణ గో ఆరాధనకు సంబంధించి దేశవ్యాప్తంగా జరిగే నిస్వార్థ సేవలో ప్రచారం చేయాలన్నారు.గో ఆరాధన దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27వ తేదీన పార్టీలకు అతీతంగా గోమాత సంరక్షణ కొరకు తహసిల్దార్ సుజాత ద్వారా భారత రాష్ట్రపతి ప్రధానమంత్రి ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి వివిధ పార్టీల ప్రతినిధులు గుండాడి వెంకట్ రెడ్డి,చెన్నిబాబు దుంపెన రమేష్, తిరుపతి రెడ్డి తడకల దేవరాజు మాలోత్ సాయి కిరణ్‌నాయక్ మిర్యాలకర్ బాబు వంగల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షకుల ముసుగులో చట్టాన్ని అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోండి

**-కలెక్టర్, సీపీ లకు ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ వినతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 27 :** గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, కావాలని దాష్టీకాన్ని ప్రదర్శించే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవాలని.. ఈదుల్ అజ్జ బక్రీద్ పండుగ నిర్వహణకై సహకరిం చాలని, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో.. నగర ఇస్లామీయ ధార్మిక పండితులు, ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు సోమవారం కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రాకి, సీపీ గౌష్ ఆలం లను వారి కార్యాలయాల్లో కలిసి వినతి పత్రములు అందజేశారు.గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు వినతి పత్రాల ను అందజేసినట్లు గులాం అహ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు.బక్రీద్‌లో ఖుర్బానీ ఇచ్చే జంతువుల్లో ఆవులు,చిన్న చిన్న దూడలు వంటివి లేకుండా జాగ్రత్తలు వహించాలని..వెటర్నరీ డాక్టర్లు ధృవీ కరించిన సర్టిఫైడ్ జంతువులను మాత్రమే కొనుగోలు చేయాలని, వారసంతల్లో ఆవులు వెళ్లకుండా ఈ బక్రీద్ మాసం సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టా లని విజ్ఞప్తి చేశారు.ఖుర్బానీ కోసం ఆరోగ్యకరమైన జంతువులు ఉండేట్లు చూసుకోవాలని,చట్ట పరిధిలో ఉండి పండుగ జరుపుకోవాలని,శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు.జంతువులు రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు ఆపితే వారికి సహకరించాలని,గోరక్షకుల ముసుగులో దుండగులు ఆపినచో తక్షణమే 100కు



కాల్ చేయాలని,సమీపంలో ఉన్న పోలీసు స్టేషన్‌కు సమాచారం అందిం చాలని కోరారు. గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అల్లరి మూకలపై, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని పోలీసు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈఅంశంపై అన్ని పార్టీలతో కలిసి జిల్లా స్థాయిలో కలెక్టర్, సీపీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. జమియతుల్ ఉలమాజిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తీ ఘియాస్ మొహియుద్దీన్, జిల్లా సున్నీ ఉలమా బోర్డు అధ్యక్షుడు మౌలా నా అలీమోద్దీన్ నిజామీ, జమియత్ ఆహిలే హాదీస్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ సమీ, సదర్ ఖాజీ హఫీజ్ మన్కబత్ షాఖాన్, సున్నీ మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్‌సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి,సిటీ జమియతుల్ ఉలమా ఉపా ధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ రిజ్వాన్,ముఫ్తీ నదీమ్, హఫీజ్ అస్గర్ అలీ,హఫీజ్ అబ్దుల్ జబ్బార్,ఎంఐఎం కార్పొరేటర్లు ఇబ్రహీం,మాజిద్ హుస్సేన్,నాయకులు అసదుల్లా బేగ్,లయన్ గఫ్ఫార్,శ్రీనివాస్ ,అసిమ్,మజారోద్దీన్, రాజు,సురేశ్, అక్బర్ అలీ,ఖాలీద్, ఖదీర్ ఖాన్, డాక్టర్ యునూస్, అహ్మద్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు బందు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 27 :** కమాన్‌పూర్ మండలంలో సోమవారం ఎరువుల దుకాణాల యజమానులు తయారీ కంపెనీల పాలసీలకు వ్యతిరేకంగా నిరసిస్తూ బందును పాటించారు.ఈ సందర్భంగా ఎరువుల డీలర్ల అధ్యక్షుడు కోలేటి రామన్న మాట్లాడుతూ ముఖ్యంగా లింక్డ్ ప్రొడక్ట్స్ కండిషన్ తొలగించాలని యూరియా కంపెనీలు బలవంత పెడుతున్నాయని,ఎఫ్ పి ఎల్ పాలసీ వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎరువుల లభ్యత తగ్గిపోతోందని డీలర్లకు సప్లై విషయంలో ఇబ్బందులు వస్తున్నాయని రైతులకు సకాలంలో ఎరువులు అందడం లేదని ఆయన పేర్కొన్నారు.ఈ బందులో ఎరువుల షాపుల యజమానుల ఉపాధ్యక్షుడు ఆకుల సదయ్య,డీలర్లు పాదం శ్రీనివాస్ కోలేటి అన్నల్ ఆకుల హరీష్ కాశెట్టి శ్యామ్,మాదాసు మహేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం**



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 27 :** వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పర్సనల్ ఇంచార్జ్ అరుణ్ జ్యోతి స్థానిక ప్రజాప్రతినిధుల తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.సీఈవో ప్రకాష్ రెడ్డి,సర్పంచ్ గాజుల శంకర్,ఉప సర్పంచ్ నాగిడి అనిల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రషీద్ పాషా,మాజీ ప్యాక్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి,గాజుల శ్రీనివాస్,హమాలీలు,రైతులుపాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ వద్దంటూ.. కూరగాయల వ్యాపారుల నిరసన



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 27 :** హుజురాబాద్ మండలం సిరిసపల్లి గ్రామ శివారులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ కం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కూరగాయల వ్యాపారుడు దీక్షను నిర్వహించారు. అలాగే అంబేద్కర్ కూడారి వద్ద ధర్నా రాస్తారో చేశారు. ఈ సందర్భంగా కూరగాయల వ్యాపారులు మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ నిర్మాణం జరిగితే తీవ్రమైన కాలుష్యం వస్తుందని ఇక పంటలు పండవని, కూరగాయల సాగు కూడా ప్రశ్నార్థకం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం జరిగితే ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయని, ఇక వ్యాపారాలు కూడా నడవవని అన్నారు.ముఖ్యంగా చిరు వ్యాపారులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ప్రభుత్వం అన్ని విషయాలు పరిగణలోకి తీసుకొని వెంటనే నిర్ణయాన్ని ఉపసంహరించుకొని.. ప్రజల్లో ఉన్న ఆందోళనను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం,విష్ణుదాసు గోపాలరావు, ఎడవెల్లి కొండల్ రెడ్డి, కూరగాయల వ్యాపారుల అసోసియేషన్ నాయకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య కాలేజీలో భారీ దొంగతనం

**-పాత నేరస్తుడు బొద్దుల యుగేందర్ అరెస్ట్**
**- కరీంనగర్ సీపీ గౌష్ ఆలం**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 27 :** రూ. 5 లక్షల నగదు, 10 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్న కరీంనగర్ టూ టౌన్ పోలీసులు కరీంనగర్, ఏప్రిల్ 26: జల్సాలకు అలవాటు పడి, కష్టం లేకుండా డబ్బు సంపాదించాలనే దుర్బుద్ధితో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఒక పాత నేరస్తుడిని కరీంనగర్ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి దొంగిలించిన రూ.5లక్షల నగదు మరియు సుమారు 10 గ్రాముల బంగారు గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**కేసు వివరాలు:**

కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దుర్శెడ్ గ్రామానికి చెందిన బొద్దుల యుగేందర్ (32)అనే వ్యక్తి గతంలోనూ పలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉండి, పీడీ యాక్ట్ కింద జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుండి వచ్చిన తర్వాత కూడా తన ప్రవర్తన మారని యుగేందర్,ఈ నెల 26వ తేదీ తెల్లవారుజామున మంకమ్మతోటలోని శ్రీ చైతన్య కాలేజీ ఆఫీసు తాళాలు పగుల గొట్టి లోపలికి ప్రవేశించాడు. బీరువాలో దాచి ఉంచిన రూ. 5 లక్షల నగదును, ఒక బంగారు చైన్ను దొంగిలించి తన ఇంటి వెనుక ఉన్న కట్టెల కుప్పలో దాచిపెట్టాడు.నమ్మదగిన సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ సృజన్‌రెడ్డి నేతృత్వం లోని బృందం నిందితుడిని దుర్శెడ్ లోని అతని నివాసం వద్ద అదుపులోకి తీసుకున్నారు.

**స్వాధీనం చేసుకున్న ఆస్తి:**

నిందితుడు చూపిన గుర్తింపు మేరకు పంచుల సమక్షంలో కింది సొత్తును స్వాధీనం చేసుకున్నారు :

**నగదు:** రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు)బంగారం: 10 గ్రాముల బంగారు చైన్.

**పోలీసుల హెచ్చరిక:**

నిందితుడు గతంలోనే చింతకుంట ఆంజనేయస్వామి గుడిలో హుండీ దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో అంగీకరించాడు.నేర ప్రవృత్తి గల వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంటుందని ,దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భం గా ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. సకాలం లో నిందితుడిని పట్టుకుని సొత్తును రికవరీ చేసిన పోలీసు బృందాన్ని సీపీ గౌష్ఆలం అభినందించారు.

# ప్రజల్లో భక్తి భావం పెంపొందాలి

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**
**-హుజురాబాద్ లో కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలకు హాజరైన ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 27 :** ప్రజల్లో భక్తి భావం పెంపొందాలని, తద్వారా సమాజంలో ప్రశాంత వాతావరణం ఆవిష్కృతం కావడంతో పాటు, నేర ప్రవృత్తి కూడా తగ్గుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సోమవారం జరిగిన కన్యకా పరమేశ్వరి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు,ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ భాగవతుల శ్రీకాంత్ శర్మ,ఆర్యవైశ్యులు ఘన స్వాగతం పలికారు.ప్రణవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ..ఆర్యవైశ్యులు ప్రతి పట్టణంలోనూ కన్యకా పరమేశ్వరి ఆలయాలను నిర్మించారని భక్తిశ్రద్ధలతో దేవాలయాలను నిర్వహిస్తున్నారని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని అన్నారు. హుజురాబాద్‌లోను ఆలయంతో పాటు ఫంక్షన్ హాల్ నిర్మించారని ఇది భక్తుల కు ఎంతగానో ఉపయోగ పడుతుందని గుర్తు చేశారు. తన తాత మాజీ ఎంపీ దివంగత సింగాపురం రాజేశ్వరరావు గతంలో ఆర్యవైశ్యులకు ఎంతగానో అండగా ఉండేవారని,మంచి సంబంధా లు కొనసాగించేవారని గుర్తు చేశారు. ఆర్యవైశ్య కమ్యూనిటీ ఇలాగే సేవా కార్యక్రమాలు భవిష్యత్తులను కొనసా గించాలని ఆకాంక్షించారు.ఆర్యవైశు ్యలకు రాజకీయంగా అవకాశాలు కల్పించేందుకు తాను తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవాలయ సందర్శన ద్వారా భక్తి భావం కలుగు తుందని..అలాగే సేవా భావం పెంపొందుతుందని..సమాజంలో మార్పు వచ్చి నేర ప్రకృతి కూడా తగ్గుతుందని అన్నారు.కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు హుజురాబాద్ వైద్యులకు తప్పకుండా ఉంటాయని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆర్ సుహాసిని, సందమల్ల బాబు,ఆర్యవైశ్య సంఘం నేతలు,కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీ సభ్యులు కటకం శ్రీనివాస్, తాటిపల్లి రాజన్న,పుల్లూరి శ్రీకాంత్, గంగిశెట్టి ప్రభాకర్,అనిల్, రాజేంద్ర ప్రసాద్,బల్లు పున్నం, పుల్లూరు సత్యం, యాదగిరి,అక్కినపల్లిశ్రవణ్ పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ ఏర్పాట్లను ఘనంగా చేయాలి

**-మున్సిపల్ కమిషనర్ కు ఎంఐఎం నేతల వినతి**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, ఏప్రిల్ 27 :** వచ్చే నెల మే 27వ తేదీన జరుపుకునే బక్రీద్ ఈదుల్ అజ్హపండుగ ఏర్పాట్లను మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా ఘనంగా చేయాలని జిల్లా కలెక్టర్ కు, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ కు, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఈవినతి పత్రాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు . పవిత్ర బక్రీద్ మాసంలో ఖుర్బానీ బలి ఇచ్చే జంతువులలో ఆవులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బక్రీద్ నమాజ్ చేసుకునేందుకు వీలుగా ఈద్గాల వద్ద నమాజ్ చేసే స్థలాన్నీ పరిశుభ్రంగా ఉంచాలని, ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా టెంట్లను సౌకర్యం కల్పించాలన్నారు. వృద్ధులకు కుర్చీలను, ఆధారంగా కూలర్లను, త్రాగునీటి వసతిని ఏర్పాటు చేయాలన్నారు. ఖుర్బానీ అయ్యాక, పశు వ్యర్థాలను తరలించేందుకు మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా అదనపు ట్రాక్టర్లను మూడు రోజుల పాటు ముస్లిం కాలనీల్లో అందుబాటులో ఉంచాలన్నారు. బ్లీచింగ్ పౌడర్ ను ముస్లిం కాలనీల్లో ఇంటింటికి పంపిణీ చేయాలన్నారు. పశుసంవర్ధక డాక్టర్ల నుంచి సర్టిఫైడ్ చేసిన జంతువులను మాత్రమే పశువులను సంతల్లోకి అనుమతించాలని విజ్ఞప్తి చేశారు లేదా వెటర్నరీ డాక్టర్లను పశు వుల సంతల్లో అందుబాటులో ఉంచాలని కోరారు. ఆవులను ఎట్టి పరిస్థితుల్లోనూ పశువుల సంతలో క్రయవిక్రయాలు జరిపేందుకు అనుమతించకూడదని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం కార్పొరేటర్లు మాజిద్ హుస్సేన్, ఇబ్రహీం, నాయకులు బాబుజానీ, ఖాజా మజారోద్దీన్, అబ్దుల్ గఫ్ఫార్, ఖదీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత షీ టీం లక్ష్యం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 27 :** రామగుండం సి. పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు, రాఘవాపుర్ గ్రామంలోని 100 రోజుల పని చేసే వారికీ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లొ భాగం గా షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా షీ టీమ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు చైల్డ్ సేఫ్టీ గురించి తెలిపారు మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్సురించి ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగు తుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక,సురేష్ ,మరియు,రాఘవాపూర్ సర్పంచ్ తాడిచెట్టి చామంతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపాలిటీలో.. కో ఆప్షన్స్ సభ్యుల ఎన్నిక..

**-కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థులకే ప్రాధాన్యం**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 27 :** హుజురాబాద్ మునిసిపాలిటీ లో కో ఆప్షన్స్ సభ్యుల ఎన్నిక సోమవారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సిఫార్సు చేసిన అభ్యర్థులే నామినేషన్లు వేసి ఎంపికయ్యారు. స్థానిక మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఉన్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అభ్యర్థులను ఎంపిక చేసినట్టుగా తెలుస్తోంది. ఆప్షన్ సభ్యులుగా విశ్రాంత ఎంఈఓ గొట్టె జమదగ్ని, ఆలేటి సుశీల, మహమ్మద్ అబ్దుల్ అలీం, ఫరీదా బేగం ఎన్నికయ్యారు. ఇందులో ఆలేటి సుశీల అలీ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నారు.ఫరీదా బేగం యువనేత ఆశు సతీమణి కావడం గమనార్హం.అలీం,ఇద్దరు ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందినవారు. ఆలేటి సుశీల బీసీ వర్గానికి, జమదగ్ని ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు. తద్వారా ఇద్దరు మహిళలకు, ఇద్దరు పురుషులకు ప్రాతినిధ్యం లభించినట్లు అయింది.కాగా కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్, మునిసిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయ్యద్,కౌన్సిలర్లు అభినందించారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 27 :** బాలింతలు గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి అని కన్నాల సర్పంచ్ గుడిసె ఘట్టయ్య అన్నారు. మంథని మండలం కన్నాల గ్రామ అంగన్వాడి సెంటర్ లో ఈరోజు బాలింతలకు కోడిగుడ్లు మరియు పౌష్టిక ఆహారం అందజేయడం జరిగింది. మరియు ప్రభుత్వం అందజేసిన అంగన్వాడి భాగ్యలక్ష్మి కి సెల్ ఫోన్ ఆయాలకు గ్యాస్ స్టవ్లు బాలింతల తల్లిదండ్రులకు కోడిగుడ్లు అందజేయడం అందజేశారు .ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మాట్లాడుతూ బాలింతలకు చిన్నారుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందజేసిన కోడిగుడ్లు బాలామృతం ప్యాకెట్లు సమృద్ధిగా వాడుకోవాలని పిల్లల ఎదుగుదలకు దోహద పడుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కేశెట్టి మధుకర్ అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి ఆయాలు సునీత లింగమ్మ పిల్లల తల్లిదండ్రులు జంగిలి శ్రీనివాస్ సంపత్ పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**
**-నేటి నుంచి మే 2 వరకు జిల్లాలో 'చిల్డ్రన్స్ వీక్' కార్యక్రమాలు**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 27 :** జిల్లాలో మహిళా శ్రేయస్సు, బాలల సంరక్షణ, యువతలో డ్రగ్స్‌పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఏప్రిల్ 27 నుండి మే 2వరకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చిల్డ్రన్స్ వీక్' వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.ఏప్రిల్ 28న మండల స్థాయిలో టీనేజ్ గర్భధారణలు, ఇంటి నుండి పారిపోయే కేసులపై అవగాహన, ఆరోగ్య, న్యాయ సలహాలు.ఏప్రిల్ 29న ఐడీఓసీలో సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన. విద్యార్థులు, తల్లిదండ్రులకు సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై సూచనలు.ఏప్రిల్ 30న అనాథ పిల్లల గుర్తింపు కోసం మండల స్థాయి సర్వే జువెనైల్ జస్టిస్ చట్టంపై అవగాహన,మే 01న ఐడీఓసీలో దత్తత, ఫోస్టర్ కేర్‌పై అవగాహన, హెల్ప్ డెస్క్ ఏర్పాటు,మే 02న జిల్లా కేంద్రంలో భారీ డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ, విద్యార్థుల చేత ప్రమాణ స్వీకారం.బాల్య వివాహాలు, పోక్సో చట్టం, బాల కార్మిక వ్యవస్థపై ప్రజల్లో చైతన్యం తేవాలని అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా ప్రజలు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విజయలక్ష్మి, ఏఎస్పీ నరేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్, డీఈఓ రాజేందర్, ఆర్డీఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యంతో రోడ్డు ప్రమాదాలు

**-రైతులు ధాన్యం రోడ్లపై పోయొద్దు**
**-హుజురాబాద్ ఏసిపి మాధవి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 27 :** రైతులు ధాన్యం రోడ్లపై ఆరబోయొద్దని,తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. హుజురాబాద్ ప్రాంతంలో జమ్మికుంట, పరకాల రూట్లతోపాటు జమ్మికుంట - వీణవంక,వావిలాల,వీణవంక కరీంనగర్ ,హుజురాబాద్ - సైదాపూర్, హుజురాబాద్ - ముల్కనూర్ ఇతర గ్రామీణ రూట్లలో రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరబోస్తున్నారని తద్వారా వాహనదారులు ధాన్యం కుప్పలను గమనించక రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.వేగంగా వచ్చిన వాహనాలు ఒక్కసారిగా కుప్పల ను చూసి ప్రమాదాలకు గురవుతున్నాయని, అదుపుతప్పి కింద పడి ఒక్కో సందర్భంలో విలువైన ప్రాణాలు కూడా పోతున్నాయని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనాలతో పాటు భారీ వాహనాలు కార్లు రవాణా వ్యాన్లు కూడా ప్రమాదా లకు గురవుతున్నాయని తెలిపారు. రైతులు ఇలాంటి పరిస్థితులను అర్థం చేసుకొని తమ ఇళ్ళ ముందు గాని, పొలాల వద్ద గాని ధాన్యం ఆరబో యాలని కోరారు. నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. గ్రామాల్లోనూ ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని తద్వారా అమాయకుల ప్రాణాలు కాపాడాలని ఏసిపి మాధవి విజ్ఞప్తి చేశారు.

## అరుదైన రికార్డు...

# 5.100 గ్రాముల మగ శిశువు జననం



**-నార్మల్ డెలివరీ చేసి వైద్య సేవలు అందించిన డాక్టర్ శ్రీ వాణి రమణ రావు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 27 :** సిరిసిల్లలో వాణి హాస్పిటల్ వైద్యురాలు శ్రీవాణి నార్మల్ డెలివరీతో శిశువుకు పురుడు పోసింది వైద్యురాలు శ్రీమతి వాణి వైద్యం వ్యాపారమైన నేటి రోజుల్లో నార్మల్ డెలివరీలు చేస్తూ వైద్య రంగా నికి వన్నె తెస్తున్న వాణి హాస్పి టల్ వైద్యురాలు శ్రీమతి శ్రీవాణి హాస్పి టల్ యాజమాన్యానికి వారు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.సిరిసిల్ల పట్టణ లోని భావన రుషినగర్‌కు చెందిన కే దివ్య భారతి బీటెక్‌లో గోల్డ్ మెడల్ సాధించి స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో టీచర్‌గా పని చేస్తుంది. శ్రీనివాస్ అనే యువకుడిని దివ్యభారతి వివాహం చేసుకుంది.దివ్య భారతి గర్భవతి కావడంతో ఆమె స్థానికంగా ఉన్న వాణి హాస్పిటల్‌లో ప్రసూతి నిమిత్తం జాయిన్ అయింది.ఆమెను పరీక్షించిన హాస్పిటల్ వైద్యురాలు శ్రీ వాణి నార్మల్ డెలివరీ చేసి ఆరోగ్యవంత మైన 5.100 గ్రాముల పండంటి మగ బిడ్డకు దివ్య భారతి జన్మనిచ్చింది.తనకు నార్మల్ డెలివరీ చేసి వైద్య సేవలు అందించిన హాస్పిటల్ యాజమాన్యం శ్రీవాణి రమణరావుకు దివ్యభారతి ఆమె భర్త శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## కపిల్ బాల కుటీర్ ఆశ్రమంలో

# విద్యార్థులకు కరాటే పోటీలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 27 :** ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరీంనగర్ గాయత్రి నగర్ లో ఉన్న కపిల్ బాల కుటీర్ ఆశ్రమంలో విద్యార్థుల కోసం కరాటే పోటీలు నిర్వహించారు.ఈ కరాటే పోటీ పరీక్షలలో సుమారు 52 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కరాటే లోని వివిధ స్థాయి బెల్టులు సాధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సీనియర్ వైద్యులు డా.రఘురామన్,శిశు మందిర్ ప్రధాన ఆచార్యులు రణధీర్,కపిల్ బాల కుటీర్ చైర్మెన్,ట్రస్టీ బల్మూరి కర్ణాకర్ రావు, వైస్ ప్రెసిడెంట్ రాజా రెడ్డి మరియు ఒకినావా కరాటే సంస్థల చీఫ్ ఎగ్జామినర్ కే. వసంత్ కుమార్ పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొని పోటీ పరీక్షలో ఉత్తీర్ణులైన బాల బాలికలకు కరాటే బెల్ట్,సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కరాటే వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగు తాయన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతో పాటు వ్యక్తిగత వికాసం, మానసిక పరిపూర్ణత సిద్ధిస్తాయన్నారు. కరాటే కేవలం పోరాటం కాదని, ఆయుధాలు లేకుండా కేవలం శరీర బలంతో ఆత్మరక్షణ చేసుకోవడం, శారీరక దృఢత్వం,క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, మానసిక ఏకాగ్రతను పెంచే ఒక అద్భుతమైన విద్యా అని వారు ఈ సందర్భంగా చెప్పారు.

## తల్లిదండ్రులను పోషించని కొడుకులకు కౌన్సిలింగ్




**చురకలు విలేకరి,జగిత్యాల,ఏప్రిల్ 27 :** కన్న తల్లిదండ్రులను పోషించని కొడుకులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో వారు తమ తల్లిదండ్రులను పోషిస్తు,బాగోగులు చూసుకుంటామని సమ్మతించి ఒప్పంద పత్రాలు సమర్పించి వెంట తీసుకెళ్లారు.జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయ కౌన్సిలింగ్ కేంద్రానికి సోమవారం జగిత్యాల, మల్యాల , కొడిమ్యాల,ధర్మపురి, గొల్ల పల్లి మండల కేంద్రాలకు చెందిన కొడుకులను తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు పిలిపించి కౌన్సిలింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, హన్మంత రెడ్డి, ప్రకాష్ రావు,ఎం. డి. యాకూబ్, రాధ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి,రాయికల్,ఏప్రిల్ 27 :** కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల్ జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ రవీందర్,మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మద్దతు ధర వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, సంఘం సి.ఈ.ఒ లు ఎలిగేటి రవికుమార్, గుగ్గిళ్ళ రమేష్ నాయకులు నాయకులు తురగ శ్రీధర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నరసింహుడి చందనోత్సవం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 27 :** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో నరసింహ స్వామి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగు తున్నాయి. సోమవారం స్వామివారి నవరాత్రుల భాగంగా స్వామివారికి చందనోత్సవం అత్యంత వైభవంగా 1 నిర్వహించారు. శ్రీ ఉగ్ర, నరసింహ స్వామికి, శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ఉదయం ప్రత్యేక అభిషేకాది పూజలు నిర్వహించి చందనోత్సవం జరిపారు. భక్తులు స్వామివారి చందనోత్సవాన్ని కనులారా తిలకించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధాన ఆలయం తో పాటు అన్ని అనుబంధం ఆలయాల్లో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

